teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 153 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 28 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## బతుకమ్మ కుంట వివాదంలో హైకోర్టు విచారణ

- హాజరుకాకపోవడంపై హైడ్రా కమిషనర్‌పై ఆగ్రహం
- హైడ్రా పనితీరుపై హైకోర్టు వ్యాఖ్యలు






# ఇదేనా దర్యాప్తు

## 5 నెలలు గడిచినా పురోగతి ఏమీ..?

- ప్రమాదంలో బాధ్యత ఎవరికో ఇప్పటికీ నిర్ధారణ కాలేదా..?
- సిగాచీ పేలుళ్ల దర్యాప్తు పట్ల హైకోర్టు అసంతృప్తి



సిగాచీ పేలుళ్ల ఘటనపై పోలీసులు చేపట్టిన దర్యాప్తు పట్ల తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ఘటన కాదని, ఒకేసారి 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన దారుణం అని సీఎస్ జస్టిస్ వ్యాఖ్యానించారు. ఇదేనా దర్యాప్తు? 5 నెలలు గడిచినా పురోగతి ఏమీ లేదు" అంటూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.


02

## పౌరసత్వానికి ఆధార్ కార్డు

# రుజువు కాదు

### న్యాయస్థానంలో కీలక వ్యాఖ్యలు

### ఓటు హక్కుపై సుప్రీంకోర్టు ప్రశ్నలు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదని వెల్లడించింది. ఆధార్ కార్డులున్న చొరబాటుదారులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆధార్ కార్డు ఉన్న పౌరుడు కాని వ్యక్తికి కూడా ఓటు హక్కులు ఇవ్వాలా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికే ఆధార్ తప్ప, ఇది స్వయంచాలకంగా ఓటు హక్కును ప్రసాదించకూడదని ప్రధాన న్యాయమూర్తి స్పష్టం చేశారు. అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ చర్య

మిగతా 2 లో



## గ్రూప్-2 మెరిట్ లిస్ట్ రద్దుపై డివిజన్ బెంచ్ ఆదేశాలు

### ఉత్తర్వులు జారీ చేస్తూ తీర్పు సస్పెండ్

### న్యాయం చేయాలని కోరుతూ పిటిషనర్ల అప్పీలు

హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): 2015-16లో నిర్వహించిన గ్రూప్-2 మెరిట్ లిస్ట్‌ను తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తమకు న్యాయం చేయాలంటూ ఇటీవలే పిటిషనర్లు మళ్లీ డివిజన్ బెంచ్‌కు అప్పీలుకు వెళ్లారు. ఈ మేరకు గురువారం మరోసారి వారి పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం సంచలన ఆదేశాలు

మిగతా 2 లో




## సర్పంచ్ ఎన్నికలు అవ్వగానే బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక ప్రకటన

.. వివరాలు 2లో



## తెలంగాణ పంచాయతీ ఎన్నికలకు

# హైకోర్టు షాక్

- మహమూద్‌పట్నం ఎన్నికలపై హైకోర్టు స్టే
- రిజర్వేషన్ల కేటాయింపుపై స్థానికుల అభ్యంతరం
- తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

02



## దేశవ్యాప్తంగా ఈడీ సోదాలు

పది రాష్ట్రాల్లో.. 15 ప్రాంతాల్లో ఒకేసారి దాడులు

వైద్య కళాశాలల అనుమతుల, లంచాల సమాచారంపై కన్ను

.. వివరాలు 2లో

## కాళోజీ వర్సిటీ స్కాంపై గవర్నర్‌కు హరీష్ రావు లేఖ

- కాంగ్రెస్ పాలనపై హరీష్ రావు తీవ్ర విమర్శలు
- ఐదుగురు పీజీ విద్యార్థులు పాస్ అవడంపై ప్రశ్నలు
- తక్షణ చర్యలకు హరీష్‌రావు డిమాండ్



హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ రాశారు. కాళోజీ యూనివర్సిటీ కేంద్రంగా జరుగుతున్న అవినీతి బాగోతంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిష్టాత్మకమైన కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాంగ్రెస్ పాలనలో

మిగతా 4 లో




## తెలంగాణలో శాంతిభద్రతల బలోపేతానికి కీలక నిర్ణయం

- సీసీ కెమెరాల నిర్వహణకు ప్రత్యేక బృందాలు
- ఐటీఎంఎస్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ

హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాంతిభద్రతల విషయంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్న విషయం తెలిసిందే. 2016 తర్వాత హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాల్లో 6 లక్షలకు పైగా సీసీ కెమెరాలు

మిగతా 2 లో

## డీజీపీ కార్యాలయం వద్ద అయ్యప్ప స్వాముల ఆందోళన

అయ్యప్ప స్వాములతో నిరసన తెలిపిన బీజేవైఎం కార్యకర్తలు

యూనిఫామ్ ధరించాలనే ఆదేశాలపై ఆగ్రహం

02





## దేశ రాజధానిలో తెలంగాణ ఈగల్ టీమ్ ఆపరేషన్

16 బృందాలతో భారీ లెవల్‌లో అంతరాష్ట్ర ఆపరేషన్

దాడితో డ్రగ్ నెట్‌వర్క్‌ను పట్టుకున్నట్లు సమాచారం

.. వివరాలు 2లో

## రక్షణ దళాలలో సైనికుల కొరత



క్ష నియామకాలకు ఆర్మీ యోచన



02

## పబ్లిక్ ప్రదేశాల్లో డెకాయ్ ఆపరేషన్

- 15 రోజుల్లో 110 మంది పోకిరీలు అరెస్ట్
- 74 మంది మేజర్లు, 36 మంది మైనర్లు
- మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి
- సీపీ సుధీర్ బాబు ఆదేశాలు జారీ

02



# ఇదేనా దర్యాప్తు?

## 5 నెలలు గడిచినా పురోగతి ఏమీ..?

తెలంగాణ బ్యూరో, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): సిగాచీ పేలుళ్ల ఘటనపై పోలీసులు చేపట్టిన దర్యాప్తు పట్ల తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ఘటన కాదని, ఒకేసారి 54 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన దారుణం అని సీఎస్ జస్టిస్ వ్యాఖ్యానించారు. ఇదేనా దర్యాప్తు? 5 నెలలు గడిచినా పురోగతి ఏమీ లేదు" అంటూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని హైకోర్టు ప్రశ్నించింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది అంటే మాటలు ఏమిటి, ఇంత పెద్ద ప్రమాదంలో బాధ్యత ఎవరికో ఇప్పటికీ నిర్ధారణ కాలేదా? అంటూ ఏఏజీ తేరా రజినీకాంత్ రెడ్డిని కోర్టు ప్రశ్నించింది. డిఎస్పి కి దర్యాప్తు ఎందుకు%ఎ%. సిట్ ఎందుకు కాదు.. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాల్సిందిగా కోర్టు వ్యాఖ్యానించింది. 54 మంది చనిపోయినా.. డిఎస్పి స్థాయి అధికారి దర్యాప్తు చేయడం ఎలా సమంజసం?" అని హైకోర్టు ప్రశ్నించింది. అయితే, ఈ కేసులో ఇప్పటి వరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని, ఇది అత్యంత తీవ్రమైన నిర్లక్ష్యం అని ప్రజాప్రయోజన వ్యాజ్య పిటిషనర్ బాబు రావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 237 మందిని విచారించినా దర్యాప్తులో పురోగతి లేదు. నిపుణుల కమిటీ పరిశీలనలో ఫ్యాక్టరీ నిర్వహణలో ఘోర లోపాలు తేలాయి. నిబంధనలకు విరుద్ధంగా 17 టన్నుల సోడియం క్లోరైడ్ నిల్వ చేశారు.. పేలుడు తీవ్రతకు 8 మంది శరీరాలు ఆనవాళ్లు లేకుండా కాలిపోయాయని గుర్తు చేసింది. ప్రభుత్వ వైఖరిపై కోర్టు ప్రశ్నలు ఏఏజీ ప్రభుత్వం నిపుణుల కమిటీ



నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటుందని కోర్టుకు తెలియజేశారు. దానికి కోర్టు స్పందిస్తూ ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత చర్యలు తీసుకుంటామని చెప్పడం సరిపోదు అని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తు నివేదికను వెంటనే సమర్పించాలి. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి డిఎస్పి స్వయంగా హాజరు కావాలని స్పష్టం చేస్తూ తదుపరి విచారణ డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.


# తెలంగాణ పంచాయతీ ఎన్నికలకు హైకోర్టు షాక్

హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హడావుడి మొదలైంది. ఫస్ట్ పేజ్ పోలింగ్‌కు సంబంధించి నోటిఫికేషన్ రిలీజ్ కాగా ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కొన్ని చోట్ల బీసీ రిజర్వేషన్ల తో పాటు స్థానిక పరిస్థితులకు భిన్నంగా అసంబద్ధంగా రిజర్వేషన్ల కేటాయింపులు ఉన్నాయనే ఆరోపణలు ఆయా జిల్లాల్లో వినిపిస్తోంది. ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా మహమూద్‌పట్నం పంచాయతీ ఎన్నికలపై హైకోర్ట్ స్టే విధించింది. పంచాయతీ పరిధిలో 300 బీసీ, 248 ఎస్సీ, 20 ఓసీ, ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉన్నారు. అయితే ఇటీవల ప్రకటించిన పంచాయతీ రిజర్వేషన్లలో సర్పంచ్ పదవి ఎస్టీ



జనరల్‌కు కేటాయించారు. మూడు వార్డు స్థానాలు కూడా అదే సామాజిక వర్గానికి కేటాయించారు. దీంతో కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీ సామాజిక వర్గానికి నాలుగు పదవులు దక్కడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు, కేవలం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డులు ఎలా రిజర్వ్ చేశారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఒకే వార్డులో ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉంటే మిగతా రెండు వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారన్న హైకోర్టు ప్రశ్నిస్తూ ఇక్కడ ఎలక్షన్ పై స్టే విధించింది.

# తెలంగాణలో శాంతిభద్రతల బలోపేతానికి కీలక నిర్ణయం




మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారు. దీంతో చోరీలు, దొంగతనాలు, ముఠా దాడులు, మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా బెస్ట్ పోలీసింగ్‌లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలోనే తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం హైదరాబాద్ నగర పరిధిలో సీసీ కెమెరాల నిర్వహణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసింది. వారికి వాహనాలు, క్రేన్లు, ఇతర సామగ్రి కూడా సమకూర్చారు. ఆ బృందాలకు పోలీసులు 'ఎంపవరింగ్ ఎవ్రీడే సేఫ్టీ టీమ్స్'గా నామకరణం చేశారు. ఈ టీమ్స్ నగరంలో సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానంగా పని చేయనున్నాయి.

మరోవైపు ఐటీఎంఎస్ ద్వారా వెయ్యికి పైగా ప్రధాన జంక్షన్లలో ఏఐ ఆధారిత కెమెరాలు అమర్చడంతో హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా, సిగ్నల్ దాటినా వాహనాలకు ఆటోమేటిగ్గా చలాన్లు పడుతున్నాయి. కేవలం 2024లో మాత్రమే 1.5 కోట్లకు పైగా ఈ-చలాన్లు పంపారు. దీంతో రోడ్డు ప్రమాదాలు, హిట్ అండ్ రన్ కేసులు గణనీయంగా తగ్గాయి. అదేవిధంగా సీసీ కెమెరాలతో షీ టీమ్స్ కు మహిళలపై వేధింపులు, స్టాకింగ్ నివారణలో అత్యంత కీలకంగా మారాయి. ముఖ్యంగా బస్టాండ్లు, మెట్రో స్టేషన్లు, మాల్స్, పబ్లిక్ ప్లేసెస్‌లో 24 గంటల పాటు మానిటరింగ్ ఉంటుంది. పబ్లిక్ ప్రదేశాల్లో డెకాయ్ ఆపరేషన్

# పబ్లిక్ ప్రదేశాల్లో డెకాయ్ ఆపరేషన్

హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని బస్టాండ్లు, మెట్రో స్టేషన్లు, కాలేజీలు, పబ్లిక్ ప్రదేశాల్లో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు పోలీసులు. ఈ క్రమంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టమని అన్నారు. 15 రోజులుగా జరిగిన ఈ ఆపరేషన్ లో 110 మంది పోకిరీలు పట్టుబడ్డట్టు తెలిపారు. పట్టుబడ్డవారిలో 74 మంది మేజర్లు కాగా 36 మంది మైనర్లు ఉన్నట్లు సమాచారం. పట్టుబడ్డవారిని సాక్ష్యాలతో కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు సీపీ సుధీర్ బాబు. నవంబర్ 1 నుండి 15 తేదీల్లో మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయని ఫోన్ ద్వారా 34, సోషల్ మీడియా ద్వారా 48, నేరుగా 53 ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. ప్రయాణికురాలిపై దాడి కేసులో ఉబర్ ఆటో డ్రైవర్ ను అరెస్ట్ చేసి క్రిమినల్ కేసు పెట్టినట్లు తెలిపారు. సోష[illegible]ల్ మీడియా వేధింపుల కేసులో మరో వ్యక్తిని అరెస్ట్ చేశామని వేరే ఫోన్ నంబర్లతో యువతిని వేధించిన కేసులో ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ ఆపరేషన్ లో భాగంగా 49 అవగాహన కార్యక్రమాలు 7,481 మందికి మహిళా హక్కులు, జాగ్రత్తలపై అవగాహన కల్పించామని తెలిపారు సుధీర్ బాబు.మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్ లో భాగంగా మహిళా కంపార్ట్‌మెంట్‌లోకి వచ్చి ప్రయాణించిన 8 మందికి ఫైన్ వేసినట్లు తెలిపారు. మహిళలు భయపడకుండా ఫిర్యాదు చేయాలని షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712662111 కి ఫోన్ లేదా మెసేజ్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు సీపీ సుధీర్ బాబు.

# పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదు

మొదటి పేజీ తరువాయి

చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా వేడివాడి వాదనలు జరిగాయి. ఆధార్ కార్డు "పౌరసత్వానికి సంపూర్ణ రుజువు కాదని ధర్మాసనం పునరుద్ఘాటించింది. అందుకే అది పత్రాల జాబితాలోని పత్రాలలో ఒకటిగా ఉంటుందనీ, ఎవరి పేరైనా తొలగిస్తే, వారికి తొలగింపు నోటీసు ఇవ్వవలసి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒక వ్యక్తి పొరుగు దేశానికి చెందినవాడు మరియు కార్మికుడు వంటి అసంఘటిత రంగంలో పనిచేస్తుంటే, వారికి మానవతా దృక్పథంతో రేషన్ లేదా ఇతర ప్రయోజనాల కోసం ఆధార్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. ఇది భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిలో భాగం. అయితే, ఆధార్ కార్డు కలిగి ఉండటం వల్ల వారిని ఓటరుగా మార్చలేము. పౌరసత్వం మరియు ఓటు హక్కుల ప్రమాణాలు వేరుగా ఉంటాయి. ఆధార్‌తో అనుసంధానించబడవు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి కూడా ఆధార్ కార్డులు అందుతున్నాయని, అలాంటప్పుడు ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన వారికి ఓటు హక్కు కూడా కల్పించాలా.. ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు అనే వాదన ఒక ప్రక్రియను రాజ్యాంగ విరుద్ధమైనదిగా మార్చలేదని సుప్రీం వ్యాఖ్యానించింది. ఆధార్ పౌరసత్వ రుజువు కాదని, ఎన్నికల కమిషన్‌కు పత్రాలను ధృవీకరించే రాజ్యాంగ హక్కు ఉందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. అలాగే కమిషన్ కేవలం పోస్టాఫీసు కాదు. పత్రాల ఖచ్చితత్వాన్ని ధృవీకరించే రాజ్యాంగ హక్కు దీనికి ఉంది. ఫారం 6లో ఏదైనా తప్పు ఉంటే, దానిపై దర్యాప్తు చేసే అధికారం కమిషన్‌కు ఉందని స్పష్టం చేశారు. ఆధార్‌ను నివాస రుజువుగా పేర్కొనడం ద్వారా పౌరులపై సందేహ భారాన్ని మోపడానికి వ్యతిరేకంగా, పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తన వాదనలను వినిపించారు. ముందుకు సాగుతున్న తీరు తొందరపాటు మరియు మినహాయింపుతో కూడుకున్నది. ఇది నిరక్షరాస్యులైన సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారం మోపుతోందన్నారు. ఫారాలు నింపడం తెలియని వారిని జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాకపోయినా, నివాసానికి సంబంధించి ప్రాథమిక ఆధారంగా పరిగణించాలని ఆయన వాదించారు. సర్ ప్రచారం లోపభూయిష్టంగా, రాజ్యాంగ విరుద్ధమైందని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో సర్ ని ప్రత్యేకంగా సవాలు చేస్తున్న పిటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు షెడ్యూల్‌ను కూడా నిర్ణయించింది. డిసెంబర్ 1 లోగా ప్రతిస్పందనలను దాఖలు చేయాలని ఎన్నికల కమిషన్‌ను బెంచ్ కోరింది. ఈ గడువులో పిటిషనర్లు తమ వాదనలను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ విషయాలు త్వరలో విచారణకు వస్తాయి.




# గ్రూప్-2 మెరిట్ లిస్ట్ రద్దుపై డివిజన్ బెంచ్ ఆదేశాలు



మొదటి పేజీ తరువాయి

జారీ చేసింది. మెరిట్ లిస్ట్ చెల్లదు అని చెప్పిన సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా కేసులో తదుపరి విచారణను మరో ఆరు వారాలకు వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తులు ప్రకటించింది. కాగా, ఇదే కేసులో సింగిల్ బెంచ్ విచారణ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని, పరిధి దాటి వ్యవహరించిందని వ్యాఖ్యానించారు. వైట్నర్, దిద్దుబాటు ఉన్న జవాబుపత్రాల కరెక్షన్‌పై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ట్యాంపరింగ్ జరిగినట్లు తెలిసినా పేపర్ కరెక్షన్ చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. సాంకేతిక కమిటీ సూచన ప్రకారం రీ కరెక్షన్ చేసి అభ్యర్థుల అర్హుల జాబితాను మళ్లీ మొదటి నుంచి నిర్ణయించాలని 8 వారాల్లోపు ఈ ప్రక్రియను ముగించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును వెలువరించింది. అయితే, తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్ సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.

# సర్పంచ్ ఎన్నికలు అవ్వగానే బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్





హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో తలసాని పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికలు అవ్వగానే మన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్ ఉంటుంది.. మెంబర్ షిప్ డ్రైవ్ అవ్వగానే కమిటీలు వేసి, యువజన విభాగం, మహిళా విభాగంతో అన్ని కమిటీలు నిర్మిస్తామని కీలక ప్రకటన చేశారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వారికే అధ్యక్ష పదవులు ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారని స్పష్టం చేశారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించాలని నిర్ణయించారు. కానీ అది సాధ్యపడలేదు. కేటీఆర్ విదేశీ పర్యటన కారణంగా ఆలస్యం జరిగింది. దీంతో లోకల్ ఎన్నికలు ముగిసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిర్వహించాలని పార్టీ డిసైడ్ అయిందని తలసాని వెల్లడించారు. మరోవైపు అన్ని స్థాయిలలో ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి పార్టీ నాయకత్వం నమోదు కమిటీలను ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం.

# దేశవ్యాప్తంగా ఈడీ సోదాలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా మరో పెద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు ప్రారంభమయ్యాయి. వైద్య కళాశాలల అనుమతుల వ్యవహారంలో లంచాలు, గోప్య సమాచారం లీక్ కేసులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ సహా పది రాష్ట్రాల్లో మొత్తం 15 ప్రాంతాల్లో ఒకేసారి ఈడీ దాడులు నిర్వహిస్తోంది. ఈ సోదాలు సీబీఐ నమోదు చేసిన FIR No. RC2182025A0014 ఆధారంగా జరుగుతున్నాయని ఈడీ అధికారులు వెల్లడించారు. సీబీఐ ఎఫ్ఐఆర్ వివరాల ప్రకారం నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులకు లంచాలు ఇచ్చి, మెడికల్ కాలేజీల తనిఖీలకు సంబంధించిన గోప్య సమాచారం పొందినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ సమాచారం ఆధారంగా కొంతమంది మెడికల్ కాలేజీల కీలక నిర్వాహకులు, మధ్యవర్తులు తనిఖీల పారామీటర్లను తమ అవసరాలకు అనుగుణంగా మార్చుకుని, అకాడెమిక్ కోర్సులకు అనుమతులు పొందినట్లు విచారణలో బయటపడినట్లు పేర్కొన్నారు. ఈడీ సోదాల్లో భాగంగా ఏడు మెడికల్ కాలేజీల ప్రాంగణాలు, అలాగే ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేరొచ్చిన కొంతమంది వ్యక్తుల నివాసాలు, కార్యాలయాలు కూడా శోధనలకు గురవుతున్నాయి. ఈడీ అధికారులు సంబంధిత ప్రాంతాల నుంచి ఆర్థిక లావాదేవీల పత్రాలు, డిజిటల్ డాటా, కమ్యూనికేషన్ రికార్డులు, ఇతర కీలక సాక్ష్యాలను సీజ్ చేసినట్లు సమాచారం. ఈ కేసుతో సంబంధం ఉన్న లంచాల లావాదేవీలు, నిధుల మార్గం, మనీలాండరింగ్ కోణంలో మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని విచారణ సంస్థలు సూచిస్తున్నాయి.

# దేశ రాజధానిలో తెలంగాణ ఈగల్ టీమ్ ఆపరేషన్

తెలంగాణ బ్యూరో, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఈగల్ టీమ్ దేశ రాజధానిలో గురువారం భారీ ఆపరేషన్ చేపట్టింది. మొత్తం 16 బృందాలతో భారీ లెవల్‌లో అంతరాష్ట్ర ఆపరేషన్ చేపట్టింది. ఏకకాలంలో జరిపిన ఈ దాడితో నైజీరియన్ డ్రగ్ నెట్‌వర్క్‌ను పట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈగల్ టీమ్స్, ఢిల్లీ పోలీసులు కలిసి నోయిడా చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. పట్టుకున్న 30 మంది నుంచి భారీగా డ్రగ్స్, డబ్బు సీజ్ చేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు లింకుల నేపథ్యంలోనే ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టినట్లు సంకేతాలు తెలుస్తోంది.



# టీ -పోల్ మొబైల్ యాప్‌ను ప్రతి ఓటరు వినియోగించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీ -పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టీ -పోల్ యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన మరియు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించుకోవాలని అన్నారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. గూగుల్ ప్లే స్టోర్ లింక్: https://play.google.com/ store/apps/detailsid Rcom.cgg.gov.in.te_poll_telugu ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్‌లో ప్రక్రియలో పాల్గొనాలని అయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ ఎంపీలతో డిప్యూటీ సీఎం భేటీ

## రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కీలక సమావేశం





హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఎంపీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. గురువారం ప్రజాభవన్‌లో రాష్ట్ర పార్లమెంట్ సభ్యులతో కలిసి ఆయన కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలు, వ్యూహంపై డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా చర్చించారు. 12 శాఖలకు సంబంధించిన 47 అంశాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ భేటీకి కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య తదితరులు, బీజేపీ ఎంపీలు రఘునందన్ రావు, నగేష్, సీఎస్ రామకృష్ణ రావు హాజరయ్యారు. కాగా, డిసెంబర్ 1 నుంచి 19 వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నారు. అయితే, ఈ సారి పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు

## మాజీ సీఎం ఓఎస్డీ రాజశేఖర్ రెడ్డిని విచారించిన సిట్

## రెండు గంటల పాటు విచారణ, స్టేట్ మెంట్ రికార్డు



హైదరాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ సీఎం కెసిఆర్ దగ్గర ఓఎస్డిగా పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారించింది. గురువారం (నవంబర్27) జూబ్లీహిల్స్ పిఎస్ కు రాజశేఖర్ రెడ్డిని పిలిపించి సిట్ అధికారులు రెండు గంటల పాటు విచారించి ఆయన స్టేట్ మెంట్ ను రికార్డు చేశారు. ఇటీవల ఎస్ ఐ బీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ను జూబ్లీహిల్స్ సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో మాజీ ఐపీస్ ప్రభాకర్ రావుతోపాటు పలువురు రాజకీయ ప్రముఖుల వాంగ్మూలాలను సిట్ రికార్డ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం సృష్టించింది. 2023 లోసుమారు 4013 పోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా సిట్ తేల్చింది. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో 618 మంది పొలిటికల్ లీడర్లు ఉన్నారు. వీళ్లతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, జర్నలిస్టుల నెంబర్లు కూడా ఉన్నాయని సెట్ తేల్చింది. అప్పటి ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వారిని విచారిస్తోంది సిట్.

# రక్షణ దళాలలో సైనికుల కొరత



తెలంగాణ బ్యూరో, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): దేశ రక్షణకు అహోరాత్రులు శ్రమించే త్రివిధ దళాల్లో ప్రస్తుతం సైన్యం కొరత తీవ్రంగా ఉంది. ఈ కొరతను భర్తీ చేసేందుకు రానున్న రోజుల్లో నియామకాలను పెంచేందుకు భారత సైన్యం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆర్మీలో దాదాపు 1.8 లక్షల మంది సైనికుల కొరత ఉన్నట్లు తెలుస్తుంది. కాగా ఇప్పటి వరకూ యేటా 45 వేల నుంచి 50 వేల మందిని ఆర్మీలో నియమిస్తూ ఉంది. ఈ సంఖ్యను ఇకపై లక్షకు పెంచే ఆలోచనలో ఇండియన్ ఆర్మీ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. కరోనా మహమ్మారి సమయంలో రెండేళ్ల పాటు నియామకాలు నిలిపివేయడమే ఈ కొరతకు కారణమట. కరోనా సమయంలో 2020, 2021లో రెండేళ్లపాటు సైన్యంలో నియామకాలు నిలిచిపోయాయి. మరోవైపు సరిగ్గా ఇదే సమయంలో ఏడాదికి 60 వేల నుంచి 65 వేల మంది వరకు సైనికులు పదవీవిరమణ చేశారు. ఆ తర్వాత నాలుగేళ్ల ఒప్పందం ప్రాతిపదికన నియామకాలకు 2022లో అగ్నిపథ్ పథకం ప్రారంభమైంది. అదే ఏడాది త్రివిధ దళాల్లో అంటే ఆర్మీ, నేవీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అంతటా దాదాపు 46,000 పోస్టులు మంజూరు చేయగా అందులో 40 వేల పోస్టులు ఆర్మీకి కేటాయించారు. ఆ సమయంలో అగ్నివీర్ నియామకాల ద్వారా సైన్యం క్రమంగా పెరుగుతుందని భావించారు. కానీ 2025 నాటికి అగ్నివీర్ ద్వారా ఆర్మీలో నియామకాల సంఖ్య కేవలం 1.75 లక్షలకు మాత్రమే పరిమితమైంది. నేవీ, ఎయిర్ ఫోర్స్ కూడా తమ సంఖ్యను దాదాపు 28,700కు పెంచుకోవాలని భావిస్తున్నాయి. 2022 అగ్నివీరుల నాలుగేళ్ల వ్యవధి వచ్చే ఏడాదితో పూర్తి కానుంది. వీరితోపాటు అనేక మంది రెగ్యులర్ సైనికులు కూడా పదవీ విరమణ చేయాల్సి ఉంది. దీంతో మునుముందు ఆర్మీలో భారీగా ఖాళీలు ఏర్పడనున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని భర్తీ చేసేందుకు ఏడాదికి లక్ష మంది అగ్నివీరులను నియమించుకోవాలని భారత సైన్యం యోచిస్తుంది. కేంద్ర ప్రభుత్వం గతంలో వెల్లడించిన వివరాలను పరిశీలిస్తే 2023లోనే త్రివిద దళాల్లో 1.55లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సైన్యంలో ఏటా పదవీ విరమణలకు, నియామకాలకు మధ్య వ్యత్యాసం ఉండటంతో భారీ స్థాయిలో ఖాళీలు ఏర్పడనున్నాయి. ప్రస్తుతం ఏడాదికి దాదాపు 20 నుంచి 25 వేల ఖాళీలు ఏర్పడుతున్నాయి. ఆ విధంగా ప్రస్తుతానికి 1.8 లక్ష ఖాళీలు ఏర్పడినట్లు అంచనా. ఈ నేపథ్యంలో సైన్యం కొరతను భర్తీ చేసేందుకు అగ్నివీరుల నియామకాలను యేటా లక్షకు పెంచాలని ఆర్మీ భావిస్తుంది.

# ఓటర్లకు టీ -పోల్ మొబైల్ యాప్ అందుబాటులో ఉంది



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో

ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీ -పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ టీ -పోల్ యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకో గలుగుతారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన మరియు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించుకోవాలని అన్నారు. ఈ యాప్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. గూగుల్ ప్లే స్టోర్ లింక్: https://play.google.com/store/ apps/detailsid Rcom.cgg.gov.in.te_poll_telugu ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్‌లో ప్రక్రియలో పాల్గొనాలని అయన సూచించారు.

# కొత్త విత్తన బిల్లు ముసాయిదాపై అభిప్రాయ సేకరణ జరిగింది

## అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్



ములుగు జిల్లా, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): రైతులు, విత్తన వ్యాపారులు, ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారుల నుండి కొత్త విత్తన బిల్లు-2025 ముసాయిదాపై అభిప్రాయాలను సేకరించడం జరిగినదని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి. హెచ్. మహేందర్ కొత్త విత్తన బిల్లు-2025 ముసాయిదాపై జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం, విస్తృత సేకరణ ములుగు జిల్లా లో రైతులు, విత్తన డీలర్లు, విత్తన ఉత్పత్తిదారులు, అన్ని సంబంధిత వర్గాలతో సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త విత్తన బిల్లు-2025 లోని సెక్షన్లు మరియు క్లాసులు, విత్తన చట్టం 1966 లోని లోపాలు మరియు కొత్త విత్తన చట్టం 2025 లోని లక్ష్యాలు ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులు, విత్తన వ్యాపారులు, విత్తన ఉత్పత్తిదారులు, నర్సరీల యజమానులు, ఇతర వాటదారులు బిల్లులోని ప్రతి క్లాజ్‌పై తమ సూచనలు అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఏటూరునాగారం అవినాష్ వర్మ, జిల్లాలోని అన్ని మండలాల మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెరగాలి

## ఆరోగ్య కేంద్రంలలోని వైద్యాధికారులకు గూగుల్ మీట్



మహబూబాబాద్, నవంబర్ 27 (తీన్మార్ న్యూస్): ఒక్కరూ లేదా ఇద్దరు పిల్లల తరువాత శాశ్వత కుటుంబ నియంత్రణపద్ధతులను పాటించేలా, పురుషులను ఎక్కువగా కుటుంబ నియత్రణ ఆపరేషన్ కు ప్రోత్సహించేలా ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు అలాగే కుటుంబ నియంత్రణ క్యాంపులు నిర్వహించడం జరుగుతున్నదని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు. గురువారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో పని చేస్తున్న వైద్యాధికారులకు గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెరగాలని, కోత కుట్టు లేని ఎన్‌ఎస్‌వి ఆపరేషన్ తో ఎటు వంటి ఇబ్బంది ఉండదని కావున పురుషులు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఆపరేషన్ కు ముందుకు రావాలన్నారు. ఈ నెల చివరి నుండి వచ్చే నెల 4 వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో పురుషుల కోసం ఎన్‌ఎస్‌వి క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలియ చేశారు. ప్రతి క్యాంపులో 30 మందికి మించకుండా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేసుకున్న వారికి రూ. 1100/- పారితోషికం ఇవ్వబడుతున్నదని వారు తమ ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ మరియు బ్యాంక్ అక్కౌంట్ వివరములు ఉన్న పాస్ పుస్తకం పేజి జిరాక్స్ తీసుకరావాలన్నారు. కావున అరులైన దంపతులు శాశ్వత కుటుంబ నియంత్రణ వ్యాసెక్టమీ శిబిరములను వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, నోడల్ అధికారి డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ ఈ ఓ లోక్యా , మనోహర్, ఉమాకర్ తదితరులు పాల్గొన్నారు.

